నిజాంసాగర్ జలాశయం ఎకో టూరిజం

## అభివృద్ధికి నిధులు మంజూరు



కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

2




# మనం



నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం । 3 । ఆగస్టు । 2025 పేజీలు: 7


# ఆర్మూర్‌కి చేరుకున్న జనహిత పాదయాత్ర

- విజయవంతంగా కొనసాగుతున్న పాదయాత్ర.
- జనసంద్రమైన ఆర్మూర్.
- అడుగడుగునా నీరాజనం పలికిన జనాలు.
- శ్రమదానం ద్వారా ప్రజల్లో సేవా భావం పెంపొందించాలన్నదే ప్రధాన లక్ష్యం.
- పేదోడి సమస్యలకు చెక్ పెట్టడానికే ఈ యాత్ర.
- ప్రజాక్షేత్రంలో ప్రజల కంటే పెద్ద దేవుళ్ళు ఎవరూ లేరు.
- మీ అందరి ఆశీర్వాదాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.
- ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్.
- పాల్గొన్న ఉమ్మడి నిజామాబాద్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు






నిజామాబాద్, ఆగస్టు 02 ( మనం బ్యూరో )

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తలపెట్టిన జనహిత పాదయాత్ర శనివారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ కు చేరుకుంది. 5 రోజులపాటు జరగనున్న ఈ పాదయాత్రలో భాగంగా రంగారెడ్డి జిల్లా పరిగిలో మొదలైన జనహిత పాదయాత్ర రెండవ రోజు సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లో కొనసాగిన అనంతరం శనివారం సాయంత్రం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గానికి చేరుకుంది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొంటున్న జనహిత

-మిగతా 2లో

## బీసీల తలరాతను 42 శాతం రిజర్వేషన్లు మార్చనున్నాయి



- కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్.
- రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోతే తప్పేముంది..?
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.

2



## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- పది సంవత్సరాల నుండి నిరీక్షించిన పేదల రేషన్ కార్డుల కల నేడు కాంగ్రెస్ పార్టీ నెరవేర్చింది
- ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ

7

# నిజాంసాగర్ జలాశయం ఎకో టూరిజం అభివృద్ధికి నిధులు మంజూరు

**- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి, ఆగస్టు 02 ( మనం జిల్లా ప్రతినిధి ): కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ జలాశయం ఎకో టూరిజం అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. కలెక్టరేట్లోని తన ఛాంబర్లో శనివారం టూరిజం కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జలాశయం వద్ద ఎకో టూరిజం అభివృద్ధికి రూ.9.98 కోట్లు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. స్వదేశ్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా టూరిజం అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. జలాశయం వద్ద ఇప్పటికే 12.30 ఎకరాల భూమిని ఎకో టూరిజం అభివృద్ధికి సేకరించినట్లు పేర్కొన్నారు. గుర్తించిన స్థలంలో వెంటనే భూమి చదును చేయడం, పిచ్చి మొక్కల తొలగింపు చేపట్టాలన్నారు. పనులు త్వరగా పూర్తి చేసి ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా డీలక్స్ రూములు, సూట్ రూములు, స్పా, యోగా సెంటర్, రెస్టారెంట్, డార్మెటరీ, మెయిన్ ఎంట్రెన్స్ ఆర్చ్, థీమ్ గార్డెన్తో పాటు చిన్న పిల్లల ఆటస్థలం నిర్మాణాల కోసం శంకుస్థాపనకు సిద్ధం చేయాలని టూరిజం కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ డీఈ విద్యాసాగర్, ఏఈ సోహెల్, జిల్లా టూరిజం అధికారి జగన్నాథం పాల్గొన్నారు.

# హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**బోధన్ మున్సిపల్ కమిషనర్**

బోధన్ టౌన్, ఆగస్టు 02 ( మనం న్యూస్ )బోధన్ మున్సిపల్ పరిధిలోని వివిధ హాస్టళ్లను మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ పరిశీలించారు. శనివారం ఉదయం అల్పాహార సమయంలో పట్టణ పరిధిలో గల ఎస్సీ బాలికల హాస్టళ్లను, అదేవిధంగా బీసీ బాలికల, మైనారిటీ బాయ్స్ హాస్టళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా అల్పాహారాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. పరిసరాలు శుభ్రంగా ఉంచకపోతే చర్యలు తప్పవని కమిషనర్ సిబ్బందిని హెచ్చరించారు. కమిషన్ వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ గణేశ్ సీవో సంతోష్, జవాన్లు కిషోర్ తదితరులు ఉన్నారు.





# ఆర్మూర్‌కి చేరుకున్న జనహిత పాదయాత్ర

మొదటి పేజీ తరువాయి



పాదయాత్ర తొలుత నిజామాబాద్ జిల్లా ఆలూరు మండల కేంద్రం నుండి ఆర్మూర్ పట్టణం వరకు పాదయాత్ర చేసి, నేడు ఉదయం పట్టణంలోని గురుకుల పాఠశాలలో శ్రమదాన కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది. కాగా... షెడ్యూల్లో స్వల్ప మార్పుల అనంతరం ఆలూరు బైపాస్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర పాత బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, మామిడిపల్లి మీదుగా పెర్కిట్ చౌరస్తాకు చేరింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ను స్వాగతం పలికారు. ముందుగా ఆలూరు బైపాస్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేసి పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పాదయాత్రను రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ప్రారంభించారు. విజయవంతంగా కొనసాగుతున్న జనహిత పాదయాత్రకు వందలాదిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులు, ఎన్ఎస్యుఐ నాయకులు, సోషల్ మీడియా ఇన్చార్జిలు తరలి రావడంతో ఆర్మూర్ పట్టణం జనసంద్రమై కనిపించింది. దారి పొడవునా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆమెకు ఘనస్వాగతం పలికి, అడుగడుగునా నీరాజనాలు అందించారు. జై కాంగ్రెస్.. జై జై కాంగ్రెస్... అంటూ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆమెకు తోడుగా నిలిచారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ ప్రజల నుంచి వినతలు స్వీకరిస్తూ, సమస్యలు వింటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ., ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జనహిత పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. పేదోడి సమస్యలకు చెక్ పెట్టడానికి జనహిత పాదయాత్ర జరుగుతుందని తెలిపారు. శ్రమదానం ద్వారా ప్రజల్లో సేవాభావం పెంపొందించాలన్నదే ప్రధాన లక్ష్యమని తెలిపారు. దేశాన్ని సమూలంగా అర్థం చేసుకునేందుకే ఈ పాదయాత్ర ద్వారా జనాల్లోకి వెళ్తున్నట్లు పేర్కొన్నారు. పాదయాత్ర చేయడం వల్ల మన లోపల మనల్ని చూసుకునే వీలుంటుందని తెలిపారు. దేవుళ్ళ దగ్గరికి వెళ్లాలంటే నడుచుకుంటూనే వెళ్తామని, ప్రజాక్షేత్రంలో ప్రజలకంటే పెద్ద దేవుళ్ళు ఎవరూ లేరని, ప్రజల దగ్గరికి వెళ్లడానికి పాదయాత్రే సరైందని పేర్కొన్నారు. గతంలో 3500 కిలోమీటర్ల పాదయాత్రను రాహుల్ గాంధీ చేపట్టి ఒక కొత్త అధ్యాయానికి తెర లేపారని పేర్కొన్నారు. 4వేల కిలోమీటర్లు పైగా పాదయాత్ర ద్వారా దేశవ్యాప్తంగా ప్రజల మనసులను అర్థం చేసుకున్న రాహుల్ గాంధీని అనుసరించడం వల్లే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. రాహుల్ గాంధీ మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని అదేవిధంగా ప్రజాక్షేత్రంలోకి జనహిత పాదయాత్ర ద్వారా వచ్చినట్లు తెలిపారు. ప్రజలందరి ఆశీర్వాదాలతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. పాదయాత్ర ద్వారా ప్రజల సామాజిక ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకోవాలని రాహుల్ గాంధీ పిలుపు మేరకు జనహిత పాదయాత్ర తలపెట్టినట్లు ఈ సందర్భంగా ఆమె వివరించారు.

రాత్రి సి కన్వెన్షన్ హాల్లో బస చేసిన అనంతరం ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు ఆలూరు మండల కేంద్రంలో శ్రమాధానం కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం అంకాపూర్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, పివిఆర్ యమునా ఫంక్షన్ హాల్ లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, మదన్ మోహన్ రావు, లక్ష్మీ కాంతారావు, కార్పొరేషన్ చైర్మన్లు మానాల మోహన్ రెడ్డి కాసుల బాలరాజ్, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బీసీల తలరాతను 42 శాతం రిజర్వేషన్లు మార్చనున్నాయి

**- కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జి మీనాక్షి నటరాజన్.**

**- రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోతే తప్పేముంది..?**

**- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.**



ఆర్మూర్, ఆగస్టు 02 ( మనం న్యూస్ ): బీసీల తలరాతను 42 శాతం రిజర్వేషన్లు మార్చనున్నాయని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. ఆమె చేపట్టిన జనహిత పాదయాత్ర ఆర్మూర్ పట్టణంలోని ఆలూరు రోడ్డు ప్రారంభమై జెండాగల్లి, గోల్ బంగ్లా, పాత బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, మామిడిపల్లి చౌరస్తా మీదుగా పెర్కిట్ వరకు సాగింది. అనంతరం పెర్కిట్ చౌరస్తాలో ఆమె మాట్లాడుతూ., పాదయాత్రలతోనే ప్రజల కష్టాలు తెలుస్తాయన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీల ప్రాతినిధ్యం కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదింపజేశారన్నారు. ఈ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని ఆమె డిమాండ్ చేశారు. కష్టాలు లేని ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికే రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పాదయాత్రలు చేపడుతున్నామన్నారు. పాదయాత్రలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ., కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఉదాసీనంగా వ్యవహరించడంతోనే ఈ రాద్ధాంతమంతా జరుగుతోందన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోతే తప్పేముందని, ఢిల్లీకి తప్పకుండా పోతామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నడవాలని కేంద్రం నుంచి ప్రాజెక్టుల కోసం ఢిల్లీకి వెళ్తామని, తమ అధినాయకత్వం సైతం ఢిల్లీలో ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్ఛార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి, మదన్ మోహన్ రావు, లక్ష్మీ కాంతారావు, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, సంపత్, కార్పొరేషన్ ఛైర్మన్లు మానాల మోహన్ రెడ్డి, కాసుల బాలరాజ్, మాజీ ఎంపీ మధు యాష్కీ, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్ఛార్జి వినయ్ రెడ్డి, ఆర్మూర్ నాయకులు పాల్గొన్నారు.

# మా ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉంది

**- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ.**



భిక్కనూరు, ఆగస్టు 02 ( మనం న్యూస్ ): తమ ప్రభుత్వ హయాంలో 70 సంవత్సరాల క్రితం నిర్మించిన ఒక్క ప్రాజెక్టు కూడా ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. కానీ అప్పటి సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రం, కట్టిన రెండేళ్లకే పగుళ్లు ఏర్పడ్డాయని తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. శనివారం నాడు ఆయన భిక్కనూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కథ స్క్రీన్ ప్లే... డైరెక్షన్ లో ఆయన హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు. ప్రాజెక్టు నిర్మించిన కొద్ది రోజులకే అధికారం కోల్పోయి కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకుంటున్నాడని విమర్శించారు. అంతర్గతంగా తమకు అందిన సమాచారం మేరకు క్యాబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారన్నారు. ఈ విషయమై ప్రభుత్వ నివేదిక కోసం ఎదురుచూస్తున్నామని, ఈనెల 14న జరిగే కేబినెట్ భేటీలో అధికారులు ఇచ్చే రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు. చట్టానికి విరుద్ధంగా లక్షా 20 వేల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు నిర్మాణ విషయమై, అప్పటి కేసీఆర్ ప్రభుత్వానికి సీరియస్ గా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ విధంగా అస్తవ్యస్త పనులు చేపట్టి గరీబోళ్ల పైసలతోపాటు, అన్ని వర్గాల ప్రజల పైసలతో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఖజానాను లూటీ చేశాడని ధ్వజమెత్తారు. గత పదేళ్ల బీ ఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, కానీ తమ ప్రభుత్వం రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు.

ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వమని, పేదల పక్షాన నిలబడే మీ ప్రభుత్వమని మీకేం కావాలన్న పనులు చేసి పెట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని షబ్బీర్ అలీ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, తహసిల్దార్ సునీత దేవి, ఎంపీడీఓ రాజ్ కిరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపరి భీమ్ రెడ్డి, మండల విద్యాధికారి రాజ్ గంగారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్, మాజీ ఎంపీపీ అధ్యక్షురాలు రేఖ సుదర్శన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంట లింగారెడ్డి, తాటిపాముల లింబాద్రి, దుంపల మోహన్ రెడ్డి, తాటిపాముల విజయ్ కుమార్ గౌడ్, అందె దయాకర్ రెడ్డి, నీల ఆంజనేయులు, శ్రీరామ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# జనహిత పాదయాత్రలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు

ఆర్మూర్, ఆగస్టు 02 ( మనం న్యూస్ ): నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం ఆలూరు నుండి ఆర్మూర్ పట్టణం వరకు జరిగిన పాదయాత్రలో మీనాక్షి నటరాజన్, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ., వెనుకబడిన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడం లో తెలంగాణ దేశంలో నే ఒక నమూన అన్నారు. 4 వేల కి.మీ పైగా పాదయాత్ర ద్వారా దేశవ్యాప్తంగా ప్రజల మనసులను అర్థం చేసుకున్న రాహుల్ గాంధీని అనుసరించడం వల్లే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. పాదయాత్ర ద్వారా ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకోవాలని రాహుల్ గాంధీ పిలుపు మేరకు మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్రను ప్రారంభించారని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పార్టీ చేస్తున్న కార్యక్రమాలు తెలుపుతూ ప్రజా పాలన అందివ్వడానికే ఈ పాదయాత్ర అని అన్నారు.

## పశు సంవర్ధకశాఖ అంబులెన్స్‌లో మందుల కొరత

**- గత నాలుగు ఐదు నెలల నుండి మందుల కొరత.**
**- ప్రైవేట్ మెడికల్ కి మందులు రాసిస్తున్న వైనం.**

కామారెడ్డి, జులై 02 ( మనం న్యూస్ ): కామారెడ్డి జిల్లాలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులను రక్షించడానికి, పశువులకు ఎలాంటి ప్రాణనాష్టం జరగకుండా గత ప్రభుత్వం ప్రత్యేకించి పశువుల కోసం అంబులెన్స్ ను ఏర్పాటు చేశారు. అయితే కామారెడ్డి జిల్లాలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ ప్రతి నియోజకవర్గానికి 1962 టోల్ ఫ్రీ ద్వారా అంబులెన్స్ కు సమాచారం అందించవచ్చు అని గత ప్రభుత్వం ప్రారంభించింది. అయితే గత ఐదు ఆరు నెలల నుండి పశుసంవర్ధక శాఖ అంబులెన్స్ లో మందుల కొరత తీవ్రంగా ఏర్పడుతుంది. అంబులెన్స్ సక్రమంగా సమయానికి చేరుకున్న పశువుల కావలసిన మందులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది. మందులు లేకపోవడంతో ప్రైవేట్ మెడికల్ నుండి మందులు తీసుకురావలసి పని ఏర్పడుతుంది. దీనివలన పశువులు పెంచే వారికి తీవ్ర ఇబ్బంది అవుతుంది. కొన్ని మారుమూల ప్రాంతాలలో పశువులకు మందులు దొరకకపోవడంతో దూరం ప్రయాణించవలసి వస్తుంది. జుక్కల్, ఎల్లారెడ్డి ప్రజలకు చాలా ఇబ్బంది పరిస్థితి ఏర్పడుతుంది. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు స్పందించి అంబులెన్స్ లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.




## ఎల్లారెడ్డి ఎమ్మెల్యేని కలిసిన టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ బృందం



ఎల్లారెడ్డి, ఆగస్టు 02 ( మనం న్యూస్ ): జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన వారి యొక్క బృందం కామారెడ్డి జిల్లా కేంద్రంకు విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుని



మర్యాదపూర్వకంగా కలిసి టిఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా పక్షాన శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కామారెడ్డి జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించగా, ఉద్యోగులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, వాటి యొక్క పరిష్కారానికి కృషి చేస్తానని మదన్ మోహన్ రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, కార్యదర్శి ఎం నాగరాజు, కోశాధికారి ఎం దేవరాజు, అర్బన్ తాలూకా అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బోధన్ మారుతి మందిరంలో ప్రత్యేక పూజలు

బోధన్ టౌన్, ఆగస్టు 02 ( మనం న్యూస్ ): బోధన్ పట్టణంలోని శ్రీ మారుతి మందిరం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మారుతి మందిరంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని రెండో శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారి దివ్య అలంకరణ ఆలయ అర్చకులు ప్రవీణ్ మహారాజు ఆధ్వర్యంలో ఆకు పూజలు నిర్వహించారు. బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం వీడిసి చైర్మన్ గంగాధర్ పట్వారి చేతుల మీదుగా, ఆలయ చైర్మన్ గుండెడి శంకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించి తీర్థప్రసాద స్వీకరించి స్వామివారి కృపా కటాక్షాలు పొందారు.





## ప్రేమ పేరుతో మోసం చేసిన నర్రా సాయిలును వెంటనే అరెస్ట్ చేయాలి

**– ఎంఆర్పీయస్ కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంతని సామ్యేల్ మాదిగ.**

బాన్సువాడ, ఆగస్టు 02 ( మనం న్యూస్ ): బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన నల్లజేరు జ్యోతిని ప్రేమ పేరుతో మోసం చేసిన అదే గ్రామానికి చెందిన నర్రా సాయిలు అనే నాయకున్ని వెంటనే అరెస్ట్ చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీయస్) కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంతని సామ్యేల్ డిమాండ్ చేశారు. బీర్కూర్ మండల కేంద్రంలోని నల్లజేరు జ్యోతి ఇంటికి శనివారం వెళ్లి ఆమెకు తమ మద్దత్తును తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ., నల్లజేరు జ్యోతిని తెలిసీ తెలియని వయసులో అంటే కేవలం పదిహేను, పదహారు ఏళ్ల వయసులో ప్రేమ పేరుతో మోసం చేసి, పదహారు ఏళ్ల తరువాత ఒక బాబు ఉండగా వదిలించుకోవాలని చూస్తున్న ఆ మూర్ఖుడిని వదిలేది లేదన్నారు. బాధితురాలు జ్యోతిని కులం పేరుతో దూశించి పది రోజులైనా వారిపై తీసుకోకపోవడం అన్యాయమని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన నలుగురిని వెంటనే అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించాలని అయన డిమాండ్ చేశారు. జ్యోతికి న్యాయం జరిగే వరకు ఎంఆర్పీయస్ ఆమెకు అండగా ఉండి, పోరాటం చేస్తుందని అయన పేర్కొన్నారు. నర్రా సాయిలుపై కేవలం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, గృహ హింస కేసు మాత్రమే నమోదయ్యాయని, అదనంగా ఫోక్సో కేసు, హత్యాయత్నం కేసులు సైతం నమోదు చేయాలని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీయస్ నాయకులు పెద్దారం గంగారాం, మెక్క శివరాజ్, బొజ్జ సాయిలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు



భీంగల్, ఆగస్టు 02 ( మనం న్యూస్ ): భీంగల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు స్వామి, పట్టణ అధ్యక్షుడు నరసయ్య, మాజీ ఎంపీపీ కర్నె సురేందర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పర్స అనంతరావు, తోట నర్సయ్య, సీనియర్ నాయకుడు దావూద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బద్ది అవినాష్, కొరాడి రాజు, సాయిబాబా సేవాలాల్, మలావత్ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల చట్టం అమలు కొరకు బిజెపి కపటనాటకాన్ని వీడాలి

**– సిపిఎం డిమాండ్.**




బోధన్ టౌన్, ఆగస్టు 02 ( మనం న్యూస్ ):బోధన్ పట్టణంలో రాజకీయ శిక్షణ తరగతులను సిపిఎం పార్టీ కార్యకర్తలకు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులను ప్రారంభిస్తూ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ., రాష్ట్రంలో 42 శాతం బిసి రిజర్వేషన్ల అమలు కొరకు అసెంబ్లీ లో చట్టం చేసి కేంద్రానికి పంపితే, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దాన్ని పార్లమెంట్లో చట్టం చేసి రాష్ట్రపతి ఆమోదం ద్వారా అమలు జరపటానికి ప్రయత్నం చేయాల్సింది పోయి, రాష్ట్రంలో నిరసనలు తెలియజేయడం ఎంతవరకు సమంజసం అని, తన బాధ్యతలను తాను నిర్వర్తించకుండా జిల్లా నుంచి ఎన్నికైనటువంటి పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ లాంటి నాయకులు ప్రయత్నాలు మాని హైదరాబాదులో నిరసన తెలపటం ప్రజలను వంచించటమే అవుతుందని, ఒత్తిడి తెచ్చి చట్టం అన్న చేయాలి లేదా రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల కొరకు కేంద్రం పైన నెపం మోపటమే కాకుండా అఖిలపక్షాన్ని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కేంద్రం పరిష్కరించని యెడల ప్రజల్లో దోషిగా నిలబెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీని, నిజామాబాద్ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీని ఎప్పుడు ప్రారంభిస్తారని, నిర్దిష్ట కాలపరిమితిని నిర్ణయించి అమలు జరపాలని, ఈ చేతులు దులుపుకుంటే సరిపోదు అని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ కార్యకర్తలని ప్రజల్ని కదిలించటానికి సన్నద్ధం చేయటం లో భాగంగానే రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిపిఎం పార్టీ బోధన్ ఏరియా కార్యదర్శి శంకర్ గౌడ్, ఏరియా కమిటీ సభ్యులు జంగం గంగాధర్, బాలయ్య మరియు నాయకులు ఎల్లప్ప, సాయిలు పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాశాలలో మొక్కలు నాటిన కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్

కామారెడ్డి టౌన్, ఆగస్టు 02 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జనహిత పాదయాత్రలో భాగంగా సంగారెడ్డి జిల్లా లోని జోగిపేట్ నియోజకవర్గంలో మూడవ రోజు అట్టహాసంగా జరిగింది. కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజ నర్సింహా తో పాటు కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ జోగిపేట్ ప్రభుత్వ కళాశాలలో శ్రమదానం చేసి మొక్కలు నాటారు. మాజీ మున్సిపల్ చైర్మన్ పాటు కౌన్సిలర్లు పిడుగు మమతా, సాయిబాబా, పాల్గొన్నారు.





## భీంగల్ పట్టణంకు చేరుకున్న మన ఆలోచన సాధన సమితి జెండాలు.

భీంగల్, ఆగస్టు 02 ( మనం న్యూస్ ): భీంగల్ పట్టణంలో మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు అధ్యక్షులు కటకం నర్సింగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మంగిళిపల్లి శంకర్,గంగపుత్ర కార్యవర్గ సభ్యులు దువ్వల శ్రీకాంత్, భీంగల్ పట్టణంలో నేడు జెండా ఆవిష్కరణ కోసం ఆర్గనైజర్స్ జెండా కిట్స్ భీంగల్ బిసి నాయకులు పల్లికొండ నర్సయ్య గంగపుత్ర కి, దుంపల శ్రీనివాస్ కి అందించారు. ఈ కార్యక్రమంలో ముత్యం గంగాధర్ తో పారం సురేందర్, మీసాల నవీన్, ఉట్నూర్ సురేష్, ముత్యం రాకేష్, కొండూరు గంగాధర్, ఎర్రోళ్ల నరసింహ, ముత్యం రంజిత్, కలిగోట అఖిల్, ఉట్నూర్ గోపి, పల్లికొండ నవీన్, నారాయణ, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ పాలనలో పేదల వైద్యానికి పెద్దపీట.

**– జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్**

బీబీపేట్, ఆగస్టు 02 ( మనం న్యూస్ ): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన పేదల వైద్యానికి పెద్దపీట వేసిందనడానికి నూతనంగా రేషన్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని సైతం త్వరలో ప్రవేశపెడతామని రాష్ట్ర ప్రభుత్వం తెలపడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే ప్రజాపాలనలో ఒక్కో సంక్షేమ పథకాన్ని అమలు చేస్తుందని ఆరోగ్యశ్రీ పథకంలో కొత్త రేషన్ కార్డు లబ్ధదారులకు, మార్పు చేర్పులు చేసుకున్న కుటుంబ సభ్యుల తోపాటు రాష్ట్రంలోని రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి యధావిధిగా ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తామనడం ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు. కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు అందించాలనే లక్ష్యంతో ఐదు లక్షల వరకు పరిమితితో ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని పది లక్షలకు పెంచిందని, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదవారు లబ్ది పొందుతారని అన్నారు. నూతన రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ సేవలు కూడా త్వరలో అందుతాయని పేదల వైద్యానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి ,మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

- పోలీసుల గౌరవ వందనం స్వీకరణ
- బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి.
- అన్ని ప్రార్థన స్థలాలు, దేవాలయ, బ్యాంకులలో సీసీ కెమెరాలు తప్పనిసరి
- రికార్డులను ఎప్పటికప్పుడు సమీకరిస్తూ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలి.
- నేరాల తగ్గుదలకు పెట్రోలింగ్ విజువల్స్ పోలీసులు పెంచాలి.
- డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

. ఎల్లారెడ్డి పిఎస్ లో చిల్డ్రన్ పార్కును ప్రారంభించిన జిల్లా ఎస్పీ



ఎల్లారెడ్డి, ఆగస్టు 02 ( మనం న్యూస్ ): ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, సిబ్బంది అందరితో మాట్లాడి, సిబ్బందికి అన్ని విషయాల గురించి తెలియజేశారు. ఎస్పీ, ఎస్సై, సీఐ, డి.ఎస్.పి తెలియజేసిన విషయాలను సిబ్బంది అందరికీ తెలుసా లేదా అని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన చిల్డ్రన్ పార్క్ ని ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారెక్, టెక్నికల్ రూమ్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి. పెండింగ్ లో ఉన్న కేసులు, దైర్య వివరాలను, ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ ను అడిగి తెలుసుకున్నారు. బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా త్వరితగతిన సిబ్బందిని కేటాయించి బాధితులకు తగ న్యాయం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలని సూచించారు. విలేజ్ పోలీసింగ్ ఆఫీసర్ తనకు కేటాయించిన గ్రామాన్ని తరచూ సందర్శించి, గ్రామ పరిస్థితులపై పూర్తి సమాచారం సేకరించాలని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, నేరాల నివారణకు చురుగ్గా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను నిర్వహణ ఎప్పటికప్పుడు సమీకరిస్తూ ఎలాంటి పెండింగ్స్ ని లేకుండా చూడాలన్నారు. రాత్రి సమయాలలో మరింత ప్రతిష్ఠంగా గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరాల అదుపునకు కృషి చేయాలన్నారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దిరెడ్డి గ్రామంలో 12 కమ్యూనిటీ సీసీ కెమెరాలు జిల్లా ఎస్పీ స్వయంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డి.ఎస్.పి యస్.. శ్రీనివాసరావు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ .రాజారెడ్డి, ఎల్లారెడ్డి ఎస్ఐ. మహేష్ , పోలీస్ శాఖ సిబ్బంది, పి ఆర్ ఓ పోలీస్ శాఖ కామారెడ్డి, పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటీయూసీ.

బాన్సువాడ, ఆగష్టు 02 ( మనం న్యూస్ ): మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్ రాములు, ఎండీఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చక్రపాణి డిమాండ్ చేశారు. ఈ మేరకు బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి శుక్రవారం నిరాహార దీక్ష చేపట్టారు. అంతకుముందు సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., మధ్యాహ్న భోజన కార్మికులకు ఆరు నెలలుగా బిల్లులు రావడం లేదని, దీంతో అప్పు చేసి విద్యార్థులకు భోజనం అందిస్తున్నారన్నారు. జిల్లాకు రావాల్సిన రూ.6 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, గుడ్లు, వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. అలాగే, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ వసతి కల్పించాలని, యూనిఫాం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.10 వేలు వేతనం అందించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సోఫియా, భాషా మియా, బాలరాజు, సంగీత, సరళ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో, పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలి.

- డిప్యూటీ కమిషనర్ రవిబాబు.

నిజామాబాద్, ఆగష్టు 02 ( మనం బ్యూరో ): ప్రతి ఇంట్లో, పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని డిప్యూటీ కమిషనర్ రవిబాబు సూచించారు. నగరంలోని నిర్మల హృదయ పాఠశాలలో విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ., ఇంటి ఆవరణలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చూడాలన్నారు. వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలను తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. ప్రధానంగా ఇంటికి వచ్చే చెత్త సేకరణ వాహనాల్లో మాత్రమే వేయాలని తెలిపారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలని చెప్పారు. ప్లాస్టిక్ వాడకంతో అనారోగ్యాలపాలయ్యే అవకాశం ఉందని డీసీ రవిబాబు సూచించారు. ప్లాస్టిక్ను పూర్తిగా నిషేధించి ప్రకృతిని కాపాడాలన్నారు. తిను పదార్థాలను కవర్లలో నిల్వ చేయద్దని సూచించారు. విద్యార్థులు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను అవగాహన కలిగించుకొని ఇతరులకు వివరించాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





## బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్

నిజామాబాద్, ఆగష్టు 02 ( మనం న్యూస్ ): నిజామాబాద్ జిల్లాలో పలువురు బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. నగరంలో బీఆర్ఎస్ నాయకులు సత్యప్రకాశ్, సుజిత్ సింగ్ ఠాకూర్లను నాలుగో టౌన్ పోలీస్స్టేషన్కు తరలించారు. నుడా మాజీ ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డిని గృహ నిర్బంధం చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిర్పరాజు, అగ్గు సంతోష్, చింతకాయల రాజు, సదానంద్లను రెండో టౌన్ పోలీస్స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లీగల్సెల్ కన్వీనర్ మధుసూదన్ రావు, కో-కన్వీనర్ పులి జైపాల్ మాట్లాడుతూ., ప్రజాపాలన అంటూ రాష్ట్రంలో పోలీసు పాలన సాగిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్కు త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారని వారు పేర్కొన్నారు. అరెస్ట్ చేసిన వారిని భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పెద్ద హనుమాన్ మందిరం వద్ద శ్రావణ మాసం పూజలు

బోధన్ టౌన్, ఆగస్ట్ 02 ( మనం న్యూస్ ): నర్సి రోడ్డు వద్ద గల పెద్ద హనుమాన్ మందిరం నందు గాండ్ల తేలికుల వంశం వారు పూర్వీకుల నుండి వస్తున్న ఆచారం ప్రకారం ప్రతి శనివారం పాలివాన్లు ఒక్కొక్క వారం ఒక కుటుంబీకులు హనుమంతుని పూజ అభిషేక కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. అందులో భాగంగా తేలి సురేష్ శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నూతనంగా పల్లకి భగవంతునికి సేవ గురించి తయారు చేయించి సమర్పించారు. ఈ సందర్భంగా పూజ పల్లకి సేవ గొప్పగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

తేలి సురేష్ అనిత, గాండ్ల నాగేశ్వరరావు, ఎస్సై, లెక్చరర్ సాయిలు, నిర్మల్ సురేష్, బీర్పూర్ గంగాధర్, బీర్కూర్ అనిల్, బాన్సువాడ సందీప్, గాండ్ల సుధాకర్ ఇంకా ఇతర బంధుమిత్రులు పాల్గొన్నారు. ఈ



కార్యక్రమం నందు పూజారి ప్రవీణ్, హనుమాన్ మందిర సేవ కమిటీ అధ్యక్షుడు శంకర్, సభ్యుడు సంగ్రామ్ ఇతరులు పాల్గొన్నారు.





## ఘనంగా బోధన్ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

బోధన్ టౌన్, ఆగస్టు 02 ( మనం న్యూస్ ): బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సుదర్శన్ రెడ్డి పుట్టినరోజును శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. గవర్నమెంట్ హాస్పిటల్ లో పండ్ల పంపిణీ, అంబేద్కర్ చౌరస్తా అన్నదాన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

భీంగల్, ఆగస్టు 02 ( మనం న్యూస్ ): కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాదయాత్ర సందర్భంగా ముందస్తుగా



బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొనకంటి నర్సయ్య, మాజీ ఎంపీపీ ఆర్మూర్ మహేష్, కౌన్సిలర్లు జోగంపల్లి సతీష్ గౌడ్, బొదిరె నర్సయ్య, మాజీ సర్పంచ్ లు ప్రవీణ్ కుమార్, ఎర్రోళ్ల సంజీవ్, మాజీ ఎంపీటీసీ ఎం.ఎ.సుర్జిల్, బీఆర్ఎస్ పార్టీ పురాణిపేట గ్రామ శాఖ అధ్యక్షులు సుంకరి గాంధీ లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారు.

## జనహిత పాదయాత్రలో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే..

ఎల్లారెడ్డి, ఆగస్టు 02 ( మనం న్యూస్ ): ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్ర శుక్రవారం సాయంత్రం ఆర్మూర్ నియోజకవర్గంలో ప్రారంభమైంది. పాదయాత్రలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ ను పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇంచార్జి మంత్రి ధనసారి అనసూయ సీతక్క ఘన స్వాగతం పలికారు.



# గడువు ముగిసిన మందులను రోగులకు ఇవ్వరాదు

**- వైద్య అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్.**



కామారెడ్డి, ఆగస్టు 02 ( మనం జిల్లా ప్రతినిధి ): గడువు ముగిసిన మందులను రోగులకు ఇవ్వరాదని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ వైద్య అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ కామారెడ్డి మండలంలోని దేవన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల క్యాసంపల్లి ఆయుష్మంన్ ఆరోగ్య కేంద్రన్ని (ఉప ఆరోగ్య కేంద్రాన్ని) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్మన్ ఆరోగ్య కేంద్రలో (ఉప ఆరోగ్య కేంద్రాన్ని) అందుతున్నటువంటి సేవల గురించి ఆరా తీశారు. రక్త పరీక్షల గదిని పరిశీలించి అవసరమైన వారికి ప్రాథమికంగా వైద్య పరీక్షలు కచ్చితంగా చేయాలని అన్నారు. అదేవిధంగా డ్రగ్ స్టోర్ ను పరిశీలించి వర్షాకాలంలో అధికంగా ఉపయోగపడే జ్వరం, విరేచనాలు, దగ్గు,జలుబు తదితర వ్యాధుల మందులను ఎప్పుడూ అందుబాటులో ఉంచాలని, కాలం చెల్లిన మందులను ఉపయోగించారని ఆదేశించారు. వ్యాక్సినేషన్ గదిని పరిశీలించి గర్భిణీలకు, చిన్నారులకు నిర్ణీత సమయాలలో వ్యాక్సినేషన్ వేయాలని సూచించారు. రోజు ఎంతమంది అవుట్ పేషంట్లు ఈ ఆస్పత్రికి వస్తున్నారని అడిగి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వైద్యులు, వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినారు.. ఆసుపత్రిలో వివిధ విభాగాలలో అందుచున్నటువంటి సేవల గురించి తెలుసుకుని సంతృప్తి చెందారు. విధుల పట్ల అలసత్వం గానీ అశ్రద్ధ వహించినటువంటి సిబ్బంది పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన వాన నీటి ఇంకుడు గుంతను పరిశీలించారు. గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడకుండా క్రమం తప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలని ఇంచార్జి పంచాయతీ సెక్రెటరీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభు కిరణ్, దేవన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జోహా ముజీబి, క్యాసంపల్లి ఉప ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మీనాక్షి దేవి ఉన్నారు.

# అమాయకులను బెదిరిస్తూ డబ్బులు దోచుకుంటున్న ముఠా

**- సోషల్ మీడియాను వేదికగా మార్చుకొని మరి....**
**- ఆర్మీ ఉద్యోగం వదిలి మరి దోపిడీ.**
**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర..**



కామారెడ్డి, ఆగస్టు 02 ( మనం జిల్లా ప్రతినిధి ): సోషల్ మీడియాను వేదికగా చేసుకుని అమాయకులను బెదిరిస్తూ డబ్బులు దోచుకుంటున్న ఐదుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఐదుగురిలో ఒకరు మైనర్ కాగా మరొకరు ఆర్మీలో ఉద్యోగం వదిలి ముఠాలో పని చేస్తున్నాడు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర శనివారం మీడియాకు వివరాలను వెల్లడించారు. గత నెల 25న కామారెడ్డిలో ఓ వ్యక్తి తనను కొందరు వ్యక్తులు ఫొటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తామని బెదిరిస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. కామారెడ్డి సబ్డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో విచారణ ప్రారంభించారు. బాధితుడు డబ్బులు పంపిన ఫోన్పే ట్రాన్సక్షన్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులు కామారెడ్డికి చెందిన వారిగా గుర్తించారు. శనివారం సంబంధిత నేరస్థులు కామారెడ్డి రైల్వే స్టేషన్ నుంచి ఢిల్లీ వెళ్లడానికి సిద్ధమయ్యారన్న పక్కా సమాచారంతో పోలీసులు ఐదుగురిని పట్టుకున్నారు. వీరిని విచారించగా సుమారు 40-50 మంది వద్ద ఇలాగే డబ్బులు తీసుకున్నట్టుగా ఒప్పుకున్నారు. అయితే వీరిపై ప్రస్తుతం కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరు, తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2, నిజామాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదయ్యాయి. నేరస్థులు కామారెడ్డి పట్టణానికి చెందిన షేక్ జోహేబ్, మహమ్మద్ మిరాజ్ పాషా, సయ్యద్ ముజఫర్ అలీ, ఒక మైనర్, సిరిసిల్ల మండలం చంద్రంపేటకు చెందిన మాజీ ఆర్మీ ఉద్యోగి షేక్ సోహైల్లను అరెస్ట్ చేసినట్టు ఎస్పీ తెలిపారు. వీరు సోషల్ మీడియా ద్వారా యాప్స్ డౌన్ లోడ్ చేసుకుని యాప్ల ద్వారా అమాయకులను పరిచయం చేసుకుని వారిని మీటింగ్ ఉందని కామారెడ్డి పట్టణంలోని మేఘా కార్ షెడ్ వద్దకు పిలిచి మీ చాటింగ్స్ మావద్ద ఉన్నాయి. మీ ఫొటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో షేర్ చేస్తామని బెదిరించి కొడుతూ వారి వద్ద ఉన్న నగదు, వస్తువులు లాక్కుంటారని తెలిపారు. మల్టిపుల్ అకౌంట్స్ ద్వారా బాధితుల ఫోన్ల నుంచి డబ్బులు ట్రాన్సక్షన్ చేసుకుంటారని వెల్లడించారు. ఇలా ఇప్పటివరకు వీరు రూ. 7లక్షల నుంచి 8 లక్షల వరకు డబ్బులు దోచుకున్నట్టు తెలిపారు. వీరి నుంచి రూ.96,350 రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్న బాధితులు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని సూచించారు. నాందేడ్ జిల్లాకు చెందిన బాధితులు కూడా ఉన్నట్టు సమాచారం ఉందని, అక్కడి పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. సోషల్ మీడియా, యాప్స్ ద్వారా పరిచయమైన వ్యక్తులను గుడ్డిగా నమ్మవద్దని ఎస్పీ సూచించారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- పది సంవత్సరాల నుండి నిరీక్షించిన పేదల రేషన్ కార్డుల కల నేడు కాంగ్రెస్ పార్టీ నెరవేర్చింది.**
**- ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ**



కామారెడ్డి, జూలై 02 ( మనం న్యూస్ ): ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అన్నారు. శనివారం కామారెడ్డి పట్టణ కేంద్రంలో గోసంగి కాలనీ, ఇంద్రానగర్ కాలనీ, హరిజన వాడలో రేషన్ కార్డుల పంపిణీ, సిసి రోడ్లకు శంకుస్థాపన  కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్అలీ  మాట్లాడుతూ., కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలను అందించే ప్రభుత్వం. ఆహార భద్రతలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని అన్నారు. రేషన్ కార్డు ఆహార భద్రత. కల్పించే కార్యక్రమంలో 1.15 కోట్ల కుటుంబాలలో 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు అందించడంతో పాటు, ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం భారతదేశ చరిత్రలో ఒక రికార్డుగా నిలిచిందని, గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదల పొట్ట కొట్టిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రక్రియను వేగవంతం చేసిందని అన్నారు. రేషన్ కార్డుల జారీలో పారదర్శకత కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పారదర్శకంగా, గ్రామసభలు ద్వారా అర్హులను గుర్తిస్తూ నిర్వహిస్తున్నామని, అర్హత గల ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని, కామారెడ్డి పట్టణానికి సిసి రోడ్లు, డ్రైనేజీలు దాదాపు 7 కోట్ల రూపాయల వరకు మంజూరయ్యాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, మహిళా సంఘాలు మహిళలకు 10 లక్షల రూపాయల ప్రమాద ఆరోగ్య బీమాను కూడా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి సంఘ సభ్యురాలికి జీవిత భీమా తప్పనిసరిగా ఉండాలని, బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి ఉన్నామని, గవర్నర్ ఆర్డీ నేన్స్ కోసం ఇప్పటికే పంపించామని, బీసీ రిజర్వేషన్ ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు పథకాల హామీలో భాగంగా ఇల్లు లేని వారికి ఇంద్రమ్మ ఇల్లు నియోజకవర్గానికి 3,500 మంజూరు చేశామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా ద్వారా రాష్ట్రంలో 51 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలానికి సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్, ఆగస్టు 02 ( మనం బ్యూరో ): ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ధర్పల్లి మండలం ఒన్నాజిపేట్లోని జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్, ఎరువుల గోడౌన్లను కలెక్టర్ సందర్శించారు. ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను, సహకార సంఘం ఎరువుల గిడ్డంగిని తనిఖీ చేశారు. పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది హాజరును పేస్ రికగ్నేషన్ విధానం ద్వారా చేపడుతున్నారా అని ఆరా తీశారు. విద్యార్థుల ప్రవేశాలు, హాజరవుతున్న వారి సంఖ్యను కలెక్టర్ ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఎరువుల గిడ్డంగుల్లో అందుబాటులో ఉన్న నిల్వలు స్టాక్ రిజిస్టర్లోని వివరాలకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించారు.

రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎరువుల వివరాలతో కూడిన స్టాక్బోర్డులను ప్రతిచోటా తప్పనిసరిగా ప్రదర్శించాలని, శాశ్వత ప్రాతిపదికన బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. జిల్లా అవసరాలకు సరిపడా ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నందున, ఎక్కడ కూడా ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడకుండా ప్రణాళికాబద్ధంగా పంపిణీ జరిగేలా కృషి చేయాలని చెప్పారు.

ఎల్లారెడ్డిపల్లిలో ఒకే ప్రాంగణంలో మూడు అంగన్వాడీ కేంద్రాలు కొనసాగుతుండడాన్ని గమనించిన కలెక్టర్ ఎందుకు ఒకేచోట నిర్వహిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. గదులు ఒకేచోట అందుబాటులో ఉన్నందున ఒకే ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని స్థానిక అధికారులు తెలిపారు. చిన్నారులను కేంద్రాలకు పంపేందుకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తూ, ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్వాడీ టీచర్ రజితను ఆదేశించారు. ఎల్లారెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి గురించి పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.



## బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ బోధన్ నియోజకవర్గం అధ్యక్షులుగా చంటీ

బోధన్ టౌన్, ఆగస్టు 02 ( మనం న్యూస్ ): తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం బోధన్ నియోజకవర్గం అధ్యక్షులుగా నవీపేట్ కు చెందిన చంటీ ని నియమిస్తున్నట్లు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సిరివెసు సంతోష్ కురుమ తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం బోధన్ పట్టణంలో నియామక పత్రం అందజేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు చంటీ మాట్లాడుతూ., నా మీద నమ్మకంతో నన్ను ఎన్నుకున్న బీసీ సంఘం జిల్లా నాయకులకు ధన్యవాదములు అని, విద్యార్థుల సమస్యలపై నిరంతరం నా వంతుగా పోరాటం చేస్తానని తెలిపారు. నియామక పత్రం అందజేసిన వారిలో బీసీ నేతలు రవిశంకర్ గౌడ్, మహమ్మద్, కోర్వ శ్రీకాంత్, రమణ, సాయిలు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే.





ఎల్లారెడ్డి, ఆగస్టు 02 ( మనం న్యూస్ ): ఎల్లారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండలంలోని ఆరగొండ, కొండాపూర్, ఎల్లారెడ్డి పల్లి గ్రామాలలో ఇటీవల పలు కారణాల వల్ల మృతిచెందిన, గాయపడిన బాధిత కుటుంబాలను శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. తామంతా అండగా ఉన్నామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు